జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 16 జూలై 2025 పేజీలు : 10



## నిర్దేశించిన సమయంలోగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలి



నిర్దేశించిన సమయంలోగా వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఎంపీడీవోలకు సూచించారు.

# హస్తంపై గుర్రు!

## మంత్రి పదవి రాకపోవడంతో కాంగ్రెస్ అధిష్టానం పై అలిగిన రాజగోపాల్ రెడ్డి



ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సహా సీఎం రేవంత్ సభలకు రాజగోపాల్ రెడ్డి డుమ్మా..!

ఇంచార్జ్ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశానికి గైర్హాజరు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానం పై అలిగినట్లుగా నియోజకవర్గం లో ప్రచారం జరుగుతున్నది. మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన ఏఐసీసీ అగ్రనేతలు సహా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ నేతల బహిరంగ సభలకు, సమావేశాలకు రాజగోపాల్ రెడ్డి గైర్హాజర్ అవుతున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇటీవల ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ కు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కమిటీల నాయకులతో, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలతో సమావేశం నిర్వహించారు.

9

## రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు తగవు



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే.."

సంక్షేమ పథకాలు అందాల్సింది పేదలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాదు...

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు

## నల్గొండ ను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం

నల్గొండ ను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని, వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి భావోద్వేగంగా పేర్కొన్నారు.



# నల్గొండ ను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం



నల్గొండ లో ఫార్మసీ కాలేజీ, లా కాలేజీ ఏర్పాటు చేయాలనేది నా చిరకాల కోరిక
ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నాం
మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నల్గొండ అభివృద్ధి పై మంత్రి కోమటి రెడ్డి సమీక్ష



**నల్గొండ జూలై 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ ను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని, వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి భావోద్వేగంగా పేర్కొన్నారు. డా. బి. ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ, కాలేజీ, స్కూల్ ఎడ్యుకేషన్ పై ఆ శాఖ ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ, రిజిస్ట్రార్, పాలక సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్సిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని, ఇన్ఫ్రా డెవలప్మెంట్ చేస్తున్ననుందున కొత్త కోర్సుల పై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ, ఎల్ ఎల్ బి, ఎల్ ఎల్ ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తున్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు. నల్గొండలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసి,లా కాలేజీ ఏర్పాటు చేయాలనేది నా చిరకాల కోరికనీ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాలేజ్,స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. డిగ్రీ, జూనియర్ కాలేజీల్లో మౌలిక సదుపాయాలు..హై స్కూల్స్ బలోపేతంపై చర్చించి, అందుకు విద్యాశాఖ అధికారులు అందించాల్సిన సహకారం పై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ కాలేజీలు,స్కూల్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై చర్చిస్తానని చెప్పారు. ఈ సమీక్షలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా, సాంకేతిక, ఉన్నత విద్యా మండలి కమిషనర్ దేవసేన, మహాత్మగాంధీ యూనివర్సిటీ వీసీ అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ రవి తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన సమయంలోగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలి



స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్



**నల్గొండ జూలై 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నిర్దేశించిన సమయంలోగా వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఎంపీడీవోలకు సూచించారు. ప్రతి వారం నిర్వహించే వారాంతపు సమీక్షలో భాగంగా మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సోక్ పిట్ల నిర్మాణం పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో న్యూట్రి గార్డెన్ల పెంపకం, వనమహోత్సవం కింద గుంతలు తవ్వడం, మొక్కలు నాటడం, నర్సరీలను చేపట్టడం, స్వచ్ఛభారత్ కింద పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ, వర్మి కంపోస్ట్ తయారీ, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశానికి గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, పంచాయతీరాజ్ ఈ ఈ, ఇతర అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## మన అమ్మ హాస్పిటల్ లో రెండు అరుదైన శస్త్ర చికిత్సలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 15(ప్రజాజ్యోతి)** :యండ్లపల్లి గ్రామానికి చెందిన లక్ష్మమ్మ అనే మహిళ గత కొన్ని సంవత్సరా లుగా కాలికి వేరికోస్ అల్సర్ తో బాధపడుతున్నారు. సూర్యాపేట మన అమ్మ హాస్పిటల్ లో సంప్రదించగా అపోల్లో హాస్పిటల్ డాక్టర్ అజయ్ వాస్క్యులర్ సర్జన్ సూర్యాపేట లోన్ మొట్టమొదటి సరిగా కోతల్లేకుండా,బ్లీడింగ్ లేకుండా లేజర్ అబ్లేషన్ పద్ధతిలో శస్త్రచికిత్స నిర్వహించారు.పేషెంట్ మొదటి రోజే తిరిగి సాధారణ స్థితిలో నడవగలిగారు.డాక్టర్ సుధీర్ కుమార్,డాక్టర్ సుప్రజ ఈ ఆపరేషన్ లో పాల్గొన్నారు.చిన్నతనం నుండి నాలుక అతుక్కుని ఉన్నటువంటి మహిళ కి కోత లేకుండా,బ్లీడింగ్ లేకుండా లేజర్ చికిత్స ద్వారా మన అమ్మ డెంటల్ హాస్పిటల్ లో డాక్టర్.రుక్మిణి చిత్ర (సూర్యాపేట లో మొట్ట మొదటి నోటి క్యాన్సర్ స్పెషలిస్ట్),డాక్టర్ వినయ్ సర్జరీ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు డాక్టర్ సుధీర్ కుమార్ మరియు ఇతర వైద్యులకు అభినందనలు తెలిపారు.

## సంపూర్ణ పారిశుద్ధ్యం కోసం..... ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు



**మిర్యాలగూడ, జూలై15, (ప్రజాజ్యోతి):**సంపూర్ణ పారిశుద్ధ్యం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలోని మురుగు కాలువల చివరన ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో శేషగిరి శర్మ తెలిపారు. మంగళవారం స్థానికంగా మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని 48 గ్రామపంచాయతీలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కాలువలో మురుగు నీరు పొర్లిపో కుండా, రోడ్లపైకి మురుగు నీరు రాకుండా, పంట పొలాల కాలవలలోకి మురుగు నీరు విడిచి పెట్టకుండా,మురుగు కాల్వల ముగింపు లో సామూహిక ఇంకుడు గుంతలు(డ్రైన్ ఎండ్ పాయింట్ కమ్యూనిటీ సోక్ పిట్స్) నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ మండలంలోని 48 గ్రామాలలో నిర్మించేందుకు 44.16 లక్షలు మంజూరైన ట్లుఎంపిడిఓ శర్మ తెలిపారు. ఒక్కొక్కటి కొలతలను బట్టి సుమారు గా రూ.92,000లు అంచనా వ్యయం ఉంటుందన్నారు. అందులో 70 శాతం స్వచ్ఛ భారత్ మిషన్ నిధులు కాగా,మిగిలినవి 15వ ఆర్థిక సంఘం, గ్రామపంచాయతీ నిధుల ద్వారా చెల్లిం చనునట్లు తెలిపారు.గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో అవసరం ఉన్న చోట గుర్తించి పంచాయతీ రాజ్ ఏ ఇ పర్యవేక్షణలో తవ్వించను న్నారన్నారు. త్వరలో నిర్మాణం పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

# విద్యార్థి మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలి

## విచారణ పూర్తికాకముందే విద్యార్థిని మృతి పట్ల అసత్య రిపోర్ట్

### పి.డి.ఎస్.యు- ఎస్ ఎఫ్ ఐ




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 15(ప్రజాజ్యోతి):** నడిగూడెం మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని నిమ్మ తనుశ మహాలక్ష్మి మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలని పి.డి.ఎస్.యు,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డెడ్ బాడీ తో స్థానిక ఏరియా హాస్పిటల్ నందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరు సింహాద్రి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, మాట్లాడుతూ, విద్యాసంస్థల్లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్న అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ఎంతో చురుకుగా ఉంటూ బాగా చదివే విద్యార్థిని తనిషా మృతి పట్ల అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. చనిపోవటానికి ముందు రోజే పేరెంట్స్ తో సంతోషంగా గడిపిన తనిషా ఆకస్మికంగా ఉరితాడుకు వేలాడటం తల్లిదండ్రులకు అనుమానాలు రేకెత్తిస్తుందన్నారు. ఒకవైపు పోలీస్ విచారణ జరుగుతుండగా పోస్టుమార్టం రిపోర్ట్ రాకముందే విద్యార్థిని చనిపోయిన గంటకే డీఈవో కుటుంబ తగాదాలతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది మీడియాకు మరియు సోషల్ మీడియాలో ప్రకటించడం సరైంది కాదన్నారు. ఎలాంటి కుటుంబ కలహాలు లేకున్నా డీఈవో అలా ప్రకటించడం పట్ల తల్లిదండ్రులు మానసికంగా కృంగిపోయారన్నారు. తప్పుడు ప్రచారం చేసిన డీఈఓ ను సస్పెండ్ చేయాలన్నారు. విద్యార్థిని మృతి పట్ల సమగ్ర విచారణ పారదర్శకంగా జరిపించి, కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి , కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, దూదిపాల ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు యాతకుల ప్రవీణ్, పులుసు శ్రవణ్ కుమార్, శివ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలపై అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలి.



**నడిగూడెం ,జులై 15, ప్రజాజ్యోతి:** పాఠశాలలపై అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు బండారు కవితారెడ్డి అన్నారు. నడిగూడలోని కస్తూరిబా పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలుసుకుని పాఠశాలను బిజెపి నాయకులతో కలిసి సందర్శించారు. సందర్శించిన వారిలో కోదాడ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కనగాల నారాయణ, రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన, జిల్లా నాయకులు ఓరుగంటి పురుషోత్తం, నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్, బిజెపి నాయకులు వెంకటేష్ బాబు జిల్లా నాయకులు దేవరశెట్టి సత్యనారాయణ నడిగూడెం మండల ఉపాధ్యక్షులు మూల బిక్షం రెడ్డి, మామిడి రామకృష్ణ, నూకపంగు గురవయ్య, నారాయణ పురం బూత్ అధ్యక్షులు గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఎస్సారెస్పీ కాలువల ద్వారా తుంగతుర్తికి గోదావరి జలాలు విడుదల చేయాలి

## కొలిశెట్టి యాదగిరిరావు.. సిపిఎం పార్టీ రాష్ట్ర సభ్యులు




**తుంగతుర్తి, జులై 15, (ప్రజా జ్యోతి):** ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి జలాలను విడుదల చేసి తుంగతుర్తి ప్రాంత రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని వీఎన్ భవనంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శిల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు నార్లు పోసుకొని నాటు పెట్టడం కోసం సిద్ధంగా ఉన్న సమయంలో వర్షాలు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరును విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులు నార్లు పోసుకున్నప్పటికీ నాటు పెట్టడం కోసం నీరు లేక వర్షాల కోసం ఎదురుచూస్తూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం గోదావరి జలాలను తుంగతుర్తి ప్రాంతానికి ఎస్సారెస్పీ కాలుల ద్వారా అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు. వర్షాలు రాకపోవడంతో రైతులు తీవ్ర నిరాశతో ఉన్నందున ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఈ ప్రాంతంలో ఉన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. ఎరువులను సకాలంలో అందించాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న ఎస్సారెస్పీ కాలువలను మరమ్మతులు చేసి చివరి ఆయకట్టువరకు నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శులు బుర్ర శ్రీనివాస్ ,కందాల శంకర్ రెడ్డి, గుమ్మడవెల్లి ఉప్పలయ్య, దేవరకొండ యాదగిరి, జిల్లా కమిటీ సభ్యుడు పులుసు సత్యం పాల్గొన్నారు.

## విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ జరపాలి...




**నడిగూడెం ,జులై 15 ,ప్రజా జ్యోతి:** నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని నిమ్మ తనుశ మహాలక్ష్మి మృతి పై సమగ్ర విచారణ జరపాలని పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కామల్ల ఉదయ్, పులి రాఖీ డిమాండ్ చేశారు. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు ఎంతో చురుకుగా ఉంటూ బాగా చదివే విద్యార్థిని తనిషా మృతి పట్ల అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. చనిపోవటానికి ముందు రోజే తల్లిదండ్రులతో సంతోషంగా గడిపిన తనిషా ఆకస్మికంగా ఉరి వేసుకోవడంలో అనుమానాలు ఉన్నాయన్నారు. పోలీస్ విచారణ జరుగుతుండగా పోస్టుమార్టం రిపోర్ట్ రాకముందే విద్యార్థిని మృతి పట్ల డీఈవో కుటుంబ తగాదాలతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది మీడియాకు ప్రకటించడం సరైంది కాదన్నారు. ఎలాంటి కుటుంబ కలహాలు లేకున్నా డీఈవో అలా ప్రకటించడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. విద్యార్థిని మృతి పట్ల తప్పుడు ప్రచారం చేసిన డీఈఓ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలని కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి రాజాసింగ్

**అదిలాబాద్ :** బీజేపీకి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తెలంగాణ రాజకీయాల్లో ఓ సంచలనం. హిందుత్వ ఎజెండాతో ఆయన చేసే వ్యాఖ్యలు జాతీయ మీడియాలోనూ మారుమోగుతుంటాయి. ఇక అంతర్జాతీయ టెర్రరిస్టుల నుండి కూడా బెదిరింపులు వస్తున్నాయని రాజాసింగ్ పలుమార్లు చెప్పడం ఆయన ఇమేజ్‌కు నిదర్శనం. అలాంటి రాజాసింగ్ రాజకీయ భవిష్యత్తుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ఇటీవలే రాజాసింగ్ పార్టీకి చేసిన రాజీనామాను ఆమోదించారు. ఈ క్రమంలో రాజాసింగ్ రాజకీయ అడుగులు ఎటువైపు అన్న చర్చ రాజకీయ వర్గాల్లో నెలకొంది. అయితే రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే ఏదో పార్టీలో చేరకతప్పదు. రాజాసింగ్ గోషామహల్ నియోజకవర్గంలో పట్టున్న నేత. బీజేపీ నుంచి ఏకైక ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భాలు ఉన్నాయి. ఇది పార్టీ గుర్తింపుతో కాకుండా, నియోజకవర్గంలో ఆయనకున్న సొంత బలంగానే చూడాలి. రాజాసింగ్ 2009లో టీడీపీ నుండి జీహెచ్‌ఎంసీలోని మంగళ్‌హాట్‌లో కార్పొరేటర్‌గా గెలిచారు. 2014 వరకు అదే పదవిలో ఉన్నారు. ఆ తర్వాత ఆయన బీజేపీలో చేరారు. ఇలా పార్టీ ఏది మారినా తన హిందుత్వ సిద్ధాంతాలను మాత్రం వదులుకోలేదు. ఇదే రాజాసింగ్ బలంగా చెప్పవచ్చు. ఇక తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లలో చేరేది లేదని ఇప్పటికే రాజాసింగ్ తేల్చి చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. ఇక బీజేపీలో ఉన్న అంతర్గత గొడవల కారణంగానే బయటకు వచ్చారు. ఇక మిగిలిన చిన్న పార్టీలు వామపక్షాలు, ఎం.ఐ.ఎంలు మాత్రమే. ఈ రెండు పార్టీలు తన హిందుత్వ సిద్ధాంతాలకు ప్రధాన శత్రువులు, కాబట్టి ఆ పార్టీలలో చేరే అవకాశమే లేదు. ఈ క్రమంలో రాజాసింగ్‌కు పార్టీల గుర్తింపు కాకుండా హిందుత్వవాదిగా మంచి గుర్తింపు ఉంది. తన సొంత బలంతో వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా కూడా గెలిచే అవకాశాలు లేకపోలేదు. ఇది రాజాసింగ్‌కు ఉన్న మొదటి ఆప్షన్.ఏ పార్టీలో చేరకుండా సొంత పార్టీ పెట్టడం. అయితే ఇది చాలా కష్టమైన పని.

# ఆగస్టు 5న నూతన పట్టణ కమిటీ ఎన్నిక

రజక సంఘం నాయకులు బాసాని గిరి, నాగభూషణం

**మిర్యాలగూడ, జులై 15,(ప్రజాజ్యోతి):** దాదులకు సామాజిక బహిష్కరణకు గురవుతున్న రజకులకు ప్రత్యేక చట్టం అమలు చేయాలని రజక సంఘం నాయకులు బాసాని గిరి, నల్లగంతుల నాగభూషణం కోరారు. మంగళవారంమిర్యాల గూడ రజక సంఘం ఆధ్వర్యం లో బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశం అన్ని రంగాలలో సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగుతున్నప్పటికీ నేటికీ అనేక గ్రామాల్లో, పట్టణాలలో రజకు లపై దాడులు, గ్రామబహిష్క రణలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలోని 17 రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రజకులను ఎస్సీ జాబితా లో చేర్చాలనిడిమాండ్ చేశారు. ఆర్థికంగా వెనుకబడిన తాము రజక వృత్తిచేసుకుంటూ హాస్పటల్, ప్రైవేటుస్కూల్స్, లాడ్జిలలో తమ యొక్క వృత్తి చేసుకుంటున్న తరుణంలో కార్పొరేట్ వ్యవస్థ మిషన్ల ద్వారా తమ వృత్తి పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. మిర్యాలగూడలో రజకులను ఆదుకోవాల్సిన బాధ్యత రజక పెద్దలుగాస్పందిస్తామని, ఎక్కడ రజకులకు అన్యాయం జరిగినా వారికి న్యాయం జరిగేలా పోరాటం చేసేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. రజకులు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి పార్టీలకు, గ్రూపులకు అతీతంగా అందరూ




కలిసికట్టుగా పోరా టాలు చేసి విజయం సాధించా లని కోరారు.రజక మహిళలు తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకొని రాజకీ యంగా, రజకుల సమస్యల పరిష్కారానికి ఒక లక్ష్యంతో ముందుకు సాగాలనికోరారు. త్వరలోనే జిల్లావ్యాప్తంగా పర్యటించి రజకులుఎదుర్కొన్న సమస్యలు తెలుసుకొని రజక సంఘం బలోపేతానికి కృషి చేయటం జరుగుతుందన్నారు. మిర్యాలగూడ పట్టణ కమిటీ కాల పరిమితి ముగిసి రద్దు కావడంతో కొత్త కమిటీని ఎన్నుకోవ టానికిఆగస్టు 8న సమా వేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈసమావేశానికి రజకులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలోఎర్రబెల్లి దుర్గయ్య, జంజరాల నాగరా జు, ఖమ్మంపాటిసైదులు, యాదగిరి, భీమరాజు, నారాయణ తుకారం ,నేరెళ్ల శేఖర్, నగేష్ ,నేరెళ్ల రవి ,రాములు బిక్షం, తదితరులుపాల్గొన్నారు.

# పోలీసు కుటుంబానికి ఆర్థిక చేయూత

సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 15(ప్రజాజ్యోతి):**సూర్యాపేట జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పని చేస్తున్న కానిస్టేబుల్ కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడం లో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా కానిస్టేబుల్ క్రిష్ణయ్య కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పోలీసు చేయూత పథకం చెక్కును జిల్లాఎస్పీ నరసింహ జిల్లా పోలీసు కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది.కృష్ణయ్య కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల జీతం నుండి విరాళం అందిస్తున్నారు అని అభినందించారు, పోలీసు కుటుంబాలకు భరోసాగా నిలుస్తున్నారు.ఈ కార్యక్రమం లో



అదనపు ఎస్పీ లు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, కోదాడ డి ఎస్ పి శ్రీధర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజు భార్గవి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్ ,వెల్ఫేర్ ఆర్.ఎస్.ఐ సాయిరాం, కుటుంబ సభ్యులు కిరణ్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు

**నాగారం జులై 15 ప్రజా జ్యోతి.**నాగారం మండలం ఏర్పడి 9 సంవత్సరాలైన కూడ కిరాయి ఇండ్లలో, ఇరుకు గదులతో, 3 కిలోమీటర్ ల పరిధిలో ఉండడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైన మండల ప్రజలకు నేటి ప్రభుత్వం మండల పరిషత్ కార్యాలయం కు 4.కోట్లు, తహసీల్దార్ కార్యాలయం కు 3:75 కోట్లు,పోలీస్ స్టేషన్ కు 3:50 కోట్లు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మంజూరు చేయడం తో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు..ఈ సందర్భంగా మండల కేంద్రం అయిన నాగారం కాంగ్రెస్ పక్షాన, ప్రజల పక్షాన ఒక ప్రకటన లో కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కడారు యాదవ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు జాజుల వీరయ్య, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కడారు సోమయ్య , గ్రామ శాఖ అధ్యక్షులు మంగదుడ్ల దశరథ, వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పలపెల్లి మల్సూర్ , సీనియర్



కాంగ్రెస్ నాయకులు దున్నపోతుల చంద్ర శేఖర్, ఆకారపు కిష్టయ్య, పేరం రాంబాబు,మంగదుడ్ల లింగయ్య , కడారు రమేష్ , కొమ్ము యాకస్వామి , చిప్పలపెల్లి శివ ,ఎలుక జయరాజు , ఎలుక గౌతమ్,తదితరులు పాల్గొన్నారు

## తుంగతుర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న పాలవరపు సంతోష్



**తుంగతుర్తి, జులై 15, (ప్రజా జ్యోతి):** తుంగతుర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన పాలవరపు సంతోష్ ఎన్నికైనట్లు లయన్స్ క్లబ్ కోఆర్డినేటర్ గుడి పూడి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. నేడు తుంగతుర్తి మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్ నూతన కమిటీ చే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా తల్లాడ కేదారి,ప్రధాన కార్యదర్శిగా పులుసు వెంకన్న, కోశాధికారిగా గుండగాని రాము,కార్యదర్శిగా యనగందుల గిరి, కోఆర్డినేటర్లుగా ఓరుగంటి శ్రీనివాస్, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి,తాళ్లపల్లి యాదగిరి ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కోఆర్డినేటర్ వై ప్రభాకర్ రెడ్డి,తీగల మోహన్ రావు, దోసపాటి గోపాల్. సతీష్ కుమార్,కె వి ప్రసాద్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మేధావులు. అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## కలుపు యాజమాన్యంపై అవగాహన.

**నడిగూడెం ,జులై 15, ప్రజాజ్యోతి:** మండలం పరిధి లోని సిరిపురం క్లస్టర్ రైతు వేదికలో మంగళవారం వానాకాలం పంటలలో కలుపు యాజమాన్యంపై పాటించాల్సిన పద్ధతులను వ్యవసాయ



శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వివరించారు. అధిక దిగుబడి సాధనకు సూచనలు ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ లో చెప్పే విషయాలను రైతులు అవగతం చేసుకోవాలని ఏఈఓ కె. రేణుక సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.ర

## 11 కెవి కరెంటు వైర్లతో నిలిచిపోయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం

కరెంటు వైర్లు తొలగించాలని కోరుతున్న గిరిజనుడు లక్కు నాయక్

సంస్థాన్ నారాయణపురం,



**జులై 15, (ప్రజాజ్యోతి) :** తాను ఇందిరమ్మ ఇంటి నిర్మాణము చేస్తున్న ప్రాంతంలో 11 కెవి కరెంటు వైర్లు అడ్డుగా ఉన్నాయని వాటిని తొలగించాలని పొర్లగడ్డ తండాకు చెందిన గిరిజనుడు ఉదావత్తు లక్కు నాయక్ విద్యుత్ అధికారులను కోరారు. సంస్థాన్ నారాయణపురం మండలం పొర్లగడ్డ తండాకు చెందిన ఉదావత్తు లక్కు నాయక్ కు ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసింది. ఆ ఇంటిని తనకున్న భూమిలో నిర్మాణం చేయడానికి పిల్లర్లు వేశాడు. కానీ పైనుంచి 11 కెవి విద్యుత్ వైర్లు వెళుతుండడంతో పని చేసే మేస్త్రీలు అవి తొలగిస్తేనే పనిచేస్తామని వివరించారు. దీనితో విద్యుత్ వైర్లను తొలగించాలని, ఇంటి నిర్మాణానికి సహకరించాలని విద్యుత్ అధికారులను కోరారు. లేదంటే తనకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకునే అవకాశం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు కృషి

జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి



**పెన్ పహాడ్ మండలం జులై 15 (ప్రజాజ్యోతి):** దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్నటువంటి ఉపాధ్యాయుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు పిఆర్టియు టీఎస్ సంఘం కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని భక్తలాపురం, గాజుల మల్కాపురం, లింగాల, అనాజిపురం, మోడల్ స్కూల్, కేజీబీవీ, పెన్ పహాడ్ తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంధ్యల వినోద్, నల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయ సమస్యల సాధనలో పి ఆర్ టి యు సంఘం ముందు ఉంటుందని, బదిలీలకు ప్రమోషన్లకు సంబంధించిన అనేక సమస్యలను పరిష్కరించడంలో సంఘం తనదైన ముద్ర వేసి ప్రభుత్వాన్ని ఒప్పించిందని, పెన్ పహాడ్ మండల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పి ఆర్టియులో సభ్యులుగా నమోదయి సంఘాన్ని బలోపేతం చేయవలసిందిగా కోరారు. రాబోయే కాలంలో ఈ హెచ్ ఎస్ విధానాన్ని నూతన పద్ధతిలో తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. కేజీబీవీ మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి లబ్ధి చేకూర్చాలని కోరారు. మండల అధ్యక్షులు సంధ్యాల వినోద్ మాట్లాడుతూ పి ఆర్ టి యు లో సభ్యత్వం ఒక వరమని పిఆర్టియు సంఘానికి మండలం నుంచి అధిక మొత్తంలో సభ్యత్వం అందించి జిల్లాలో పెన్ పహాడ్ మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,ఎంఇఓ నకరికంటి రవి, మాజీ జిల్లా గౌరవ అధ్యక్షులు కందుకూరి శివ శంకర్, మండల ప్రధాన కార్యదర్శి నల్ల శ్రీనివాసులు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ నెమ్మని వెంకటేశ్వర్లు ,తన్నీరు ప్రమీల, యరగాని లింగయ్య, మేకల రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచురి కృష్ణయ్య జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షలు బొమ్మిడి కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నాగయ్య, ఉపాధ్యాయులు శ్రీపాద ఉపేందర్, మహబూబ్ అలీ, వెంకటేశ్వర్లు, హనుమంతు, దనేశ్వర రావు, సంఘ బాధ్యులు పాల్గొని సభ్యత్వాలను అందించారు.

# సీఎం కుర్చీలో ఉన్నావ్.. హుందాగా మాట్లాడు రేవంత్...!

వ్యక్తిగత విమర్శలు మాని, పరిపాలన పై ద్రుష్టి పెట్టు

-ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి



**మిర్యాలగూడ, జులై 15,(ప్రజాజ్యోతి):** గౌరవప్రదమైన ముఖ్యమంత్రి పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకుల పై వ్యక్తిగత విమర్శలు చేసి స్థాయి దిగదార్చుకోవద్దని, హుందాతనంగా వ్యవహరించాలని, పరిపాలనపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి హితవు పలికారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో సోమవారం జరిగిన అధికారిక కార్యక్రమంలో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ని లక్ష్యంగా చేసుకొని,వ్యక్తిగత దూషణలు అర్థంపర్థం లేని ఆరోపణలు చేశారన్నారు. ప్రజల ఆదరాభిమానాలతో ఎమ్మెల్యే గా గెలుపొందిన జగదీష్ రెడ్డి ప్రతిపక్షంలో ఉంటూ నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తున్నప్పటికీ, సీఎం రేవంత్ రెడ్డి మూడు ఫీట్లు అంటూ వ్యక్తిగత హననం చేయటం పద్ధతి కాదన్నారు. ఓటుకు నోటు కేసులో ముద్దాయిగా ఉన్న ముఖ్యమంత్రి గోదావరి జలాల మళ్లింపుతో తెలంగాణ నీటి కష్టాలు తీర్చాలని లక్ష్యంతో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన భవనాలు ప్రాజెక్టులు ప్రారంభోత్సవాలు చేస్తూ కాలం గడపటం తప్ప, 19 నెలల కాలంలో ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ చేసింది ఏమీ లేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిననోటిఫికేషన్,జరిపిన పరీక్షలు మర్చిపోయి తామే 60 వేల ఉద్యోగాలు కల్పించినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను తప్పుదోవపట్టిస్తుందన్నారు. వ్యక్తిగత విమర్శలు మానుకొని ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని మరణం పై సమగ్ర విచారణ చేపట్టాలి

మాల మహానాడు ...



**నడిగూడెం, జులై 15, ప్రజాజ్యోతి:** నడిగూడెం కస్తూరిబా గాంధీ పాఠశాలలో సోమవారం అర్ధరాత్రి పదవ తరగతి చదువుతున్న తనుషా మహాలక్ష్మి ఆత్మహత్యపై సమగ్ర విచారణ చేపట్టాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్ళపెల్లి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విద్యార్థిని మృతదేహాన్ని పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థిని మృతి పై పలు అనుమానాలు ఉన్నాయని, ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని విచారణ చేపట్టి, ఆత్మహత్యకు గల కారణాలను రాబట్టాలని కోరారు. వారితోపాటు మండల మాల మహానాడు అధ్యక్షుడు కొమ్ము రమేష్,మాల మహానాడు మండల మహిళా అధ్యక్షురాలు నొసిన లావణ్య,మండల ప్రధాన కార్యదర్శి బోరుగడ్డ థామస్, మాల మహానాడు సీనియర్ నాయకులు గాజుల పున్నమ్మ, పసుపులేటి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు ?.

## చెక్ బోన్స్ కేసు లో మూడు నెలల జైలు శిక్ష

**తుంగతుర్తి, జులై 15,(ప్రజా జ్యోతి):** చెక్ బౌన్స్ కేసులో ఓ వ్యక్తికి మూడు నెలల జైలు శిక్ష తో పాటు 4 లక్షల రూపాయల నష్టపరిహారం బాధితుడికి చెల్లించాలని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మొహమ్మద్ గౌస్ పాషా మంగళవారం తీర్పునిచ్చారు.కేసు వివరలో కి వెళ్తే తిరుమలగిరి మండల కేంద్రానికి మందడి సోమేశ్వర్ రెడ్డి జనవరి 2017 సంవత్సరంలో ముద్దాయి అయినా నల్లగొండ మండలం దండం పెల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన వీరయ్య కి మూడు లక్షలు హ్యాండ్ లోన్ ఇచ్చాడు. అతడు తిరిగి చెల్లించకపోవడంతో 01-08-2017 నాడు తుంగతుర్తి కోర్టు లో కేసు వేసినాడు న్యాయవాది.హరిచరణ్ ద్వారా నిందితుడి అడ్వకేట్ వెంకటేశ్వర్లు కేసు వాదించారు.

## ముఖ్యమంత్రి వ్యక్తిగత దూషణలు మానుకోవాలి.

మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం పెన్ పహాడ్ మండలం



**జులై 15 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి స్థాయి దిగజారి మాట్లాడుతూ నేను ఇష్టం వచ్చినట్టు మాట్లాడి వ్యక్తిగతంగా దూషణలు చేస్తే తెలంగాణ ప్రజలు నన్ను ఏదో మెచ్చుకుంటారని అపోహలో ఉన్నావా రేవంత్ రెడ్డి అని పెన్ పహాడ్ మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షంఅన్నారు. వారి వెంట బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్ ఉన్నారు అనంతారం ఎక్స్ రోడ్ వద్ద పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తన కు ఉన్న ముఖ్యమంత్రి పదవికి చెడ్డ పేరు వచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.రేవంత్ రెడ్డి నీవు ముఖ్యమంత్రివై ఉండి మా నాయకుడు ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు శ్రీ గుంట కండ్ల జగదీష్ రెడ్డిని వ్యక్తిగతంగా దూషణలు చేస్తున్నారని ఇటువంటి పదజాలం వాడడం తప్పని తెలంగాణ ఉద్యమకారుడు హ్యాట్రిక్ శాసనసభ్యులు జగదీష్ రెడ్డిని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నావు,అవును మా నాయకుడు కాళేశ్వరం లో నీళ్లు ఉన్నాయి నీళ్లు ఎందుకు ఇవ్వట్లేదు అని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారు జాగ్రత్త అని హెచ్చరించారు .రేషన్ కార్డుల గురించి నీవు నీ కాంగ్రెస్ పార్టీ నాయకులు నోటి కొచ్చిందల్లా మాట్లాడుతున్నారు.గత పది సంవత్సరాల పరిపాలనలో కేసీఆర్ ఆరు లక్షల యాభైవేల రేషన్ కార్డులు ఇచ్చారని గుర్తు చేశారు.మీ అరాచకపు మాటలతో మీ కిందిస్థాయి కాంగ్రెస్ నాయకులకు గ్రామాలలో అరాచకం చేయడానికి ఆద్యం పోస్తు న్నారని కాంగ్రెస్ నాయకులు ఇటువంటి చిల్లర పనులు చేస్తే చిల్లర మాటలు మాట్లాడితే బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో సూర్యాపేటలో గుంటకండ్ల జగదీష్ రెడ్డి నాయకత్వంలో చాలా బలంగా ఉన్నదని ఇలానే చేస్తే ఊరుకునేది లేదని రేపు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలతో తగిన బుద్ధి చెప్పిస్తామని అన్నారు. వీరితోపాటు మండల నాయకులు పొదిలి నాగార్జున, దంతాల వెంకన్న, నెమ్మాది నగేష్, బాదే ధర్మయ్య, దాసరి శ్రీను, దాచేపల్లి సుధాకర్, చిట్టెపు నారాయణరెడ్డి, మేకల విజయ్, మల్లెపల్లి రామయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎస్ఎస్,బిజెపి పాలిత రాష్ట్రాలలో డబుల్ ఇంజన్ సర్కార్ అక్కడ అభివృద్ధి కాదు అఘుత్యాలకు నెలువైంది

ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు మోదాల విజయ్ కుమార్

**నాగారం జులై 15 ప్రజా జ్యోతి.** ఆర్ఎస్ఎస్, బిజెపి పాలిత ప్రాంతాలలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంది అక్కడ అభివృద్ధి కాదు అఘాత్యాలకు నిలువైనదని ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు మోదాల విజయకుమార్ అన్నారు. మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ ఎన్.ఎస్.యు.ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు ఎడవెల్లి వెంకటస్వామి పిలుపుమేరకు, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న ల, ఆదేశాల మేరకు వారు మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్ పాలిత రాష్ట్రమైన ఒడిశాలో ఏబివిపి కి చెందిన విద్యార్థిని ప్రొఫెసర్ హెచ్వోడి మానసిక, లైంగిక, వేధింపులకు గురి చేస్తున్నారని సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోకపోవడం వల్ల తీవ్రమనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ అరాచక చర్యలు ఎన్.ఎస్.యు.ఐ జాతీయ స్థాయి నుండి మండల స్థాయి, గ్రామస్థాయి వరకు తీవ్రంగా ఖండిస్తున్నాదని తెలిపారు. ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వం (భేటీ బచావో ) అనే నినాదాన్ని అడ్డుపెట్టుకొని ఓట్లు దండుకోవడమే తప్ప , ఆ నినాదాన్ని , అమలు పరచడంలో పూర్తిగా విఫలమైందని మరోసారి రుజువయిందని అన్నారు, అదేవిధంగా ఈఈ ఘటనపై విచారణ జరగాలని పదేంతవరకు పోరాడుతామని హెచ్చరించారు. మరియు ప్రధాని మోదీ మోసం వీడి, దేశ ప్రజలకు,విద్యార్థులకు సమాధానం ఇవ్వాలని, నా పాలనలో ఇక జరగదని దేశ ప్రజలని క్షమించమని




దేశ ప్రజలకు తెలియజేయాలని కోరారు, చెప్పని యెడల ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకత్వంలో పదవులల్లో ఉన్నటువంటి రాజకీయ నాయకులు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో ఎన్.ఎస్.యు.ఐ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కొండగడుపుల ప్రవీణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ యాకూబ్ వలి,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల సోషల్ మీడియా కొలిపాక సాయి కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకట్ రెడ్డి, బయ్యం వెంకన్న, ఎన్.ఎస్.యు.ఐ పసునూర్ గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పత్తేపురం రాఖీ, లింగమల్లు, సతీష్, హరీష్, శేఖర్ తధితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుడి జ్ఞాపకార్థం కబడ్డీ పోటీలు

**హాలియా,జూలై15(ప్రజా జ్యోతి) :** జాతీయ కబడ్డీ క్రీడాకారుడు షేక్ జావేద్ జ్ఞాపకార్థం ప్రథమ వర్ధంతి సందర్భంగా హాలియా పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఎస్ ఐ సాయి ప్రశాంత్ రిబ్బన్ కట్ చేసి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. మంగళవారం జాతీయ కబడ్డీ క్రీడాకారుడు వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్.జావిద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మండల వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించినారు.ఈ సందర్భంగా ఎస్ ఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.గెలుపు ఓటములను క్రీడలలో క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని సూచించారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రథమ బహుమతి జెడ్ పి హెచ్ ఎస్ హాలియా,ద్వితీయ బహుమతి ఆకాంక్ష హై స్కూల్,మూడో బహుమతి లక్ష హైస్కూల్ విద్యార్థులు గెలుపొందినారు.ఇట్టి విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు



అందజేశారు కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శైలజ, పిడి వెంకట్రామిరెడ్డి,సి.హెచ్.డోమినిక్ అనుముల మండల వ్యాయామ ఉపాధ్యాయుల అధ్యక్షుడు నరేష్, కార్యదర్శి ఆవుల చంద్రశేఖర్, ఎడవల్లి రాంబాబు, మంగ్యా నాయక్, రమేష్, అనిల్, రాము, కనకదుర్గ, మంగ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యత పరిమాణాలు పాటించాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య

**చౌటుప్పల్, జూలై 15 ( ప్రజా జ్యోతి ) :** సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ పట్టణం లోని వలిగొండ రోడ్డు 13వ వార్డు.వెంకటరమణ కాలనీలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులను మంగళవారంవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి తో




కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్, మొగుదాల రమేష్, వర్కాల కుమార్, మాజీ కౌన్సిలర్ లు బొడిగె అరుణ బాలకృష్ణ, అంతటి విజయలక్ష్మి బాలరాజ్, సంధగళ్ళ విజయ సతీష్, పాక చిరంజీవి, బొంగు జంగయ్య, సుర్వి నరసింహ, పస్తం గంగారాములు, తొర్పునూరు రవి, ఆంజనేయులు చారి, అనెమోని గోవింద్, ఊడుగు రమేష్, నాగేష్, మలిగే మల్లేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ చొరవతో రూ 4,50,000 లక్షల ఎల్ ఓ సి మంజూరు

పాలకీడు మాజీ సర్పంచ్ బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి సహకారంతో

**పాలక వీడు, జులై 15(ప్రజా జ్యోతి):** వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ పేదరాలి కుమారుడు తాళ్ల పెళ్లి చందు పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ చూపి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 4,50,000 లక్షలు ఎల్ఓసి మంజూరీ చేయించి ఔదార్యం చూపారు. పాలకవీడు మండలం



పాలకీడు గ్రామానికి చెందిన తాళ్ల పెళ్లి చిన్నప్ప కుమారుడు తాళ్లపల్లి చందు హైదరాబాద్ నిజాం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చేతిలో ఉన్న చివరి రూపాయి వరకు ఖర్చు కాగా ప్రభుత్వ నుండి ఆర్థిక సహకారం అందించాలని తాళ్లపల్లి చందు వల్ల అమ్మ పాలకవీడు మాజీ బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి నీ ఆశ్రయించారు. దీంతో బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి ఉత్తమ్ వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వైద్య చికిత్సల నిమిత్తం రూ 4,50,000 లక్షలు మంజూరి చేయించారు. మాజీ సర్పంచ్ బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి బాధితుడు తాళ్లపల్లి చందు కు మంజూరైన రూ 4,50,000 లక్షల ఎల్ వో సి ని అందజేసి అండగా ఉంటానని ధైర్యం కోల్పోవద్దని బాధితుడి కి భరోసా కల్పించారు. బాధితుడి కుటుంబ సభ్యులు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, పాలకీడు మాజీ సర్పంచ్ బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి కి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిసి రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

బీఆర్ఎస్ నాయకుడు బోల్లురి సైదులు

**చిట్యాల, జూలై 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** చిట్యాల మున్సిపాలిటీలోని 11వ వార్డు, పాత శివనేనిగూడెం రోడ్డులో శివాలయం వీధిలో అభి వృద్ధి పనుల పేరిట ప్రారంభించిన





త్రాగునీటి పైప్‌లైన్ వేసే నిర్మాణ పనులతో వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అమృత్ పథకం కింద చేపట్టిన పైప్‌లైన్ పనుల కోసం ఇప్పటికే నిర్మితమైన సిమెంట్ కాంక్రీట్ (సిసి) రోడ్లను తొలగించి పైపు లైన్లు వేశారు. అయితే, పైప్‌లైన్ పనులు పూర్తయినప్పటికీ ధ్వంసమైన రోడ్లను పునరుద్ధరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో ఈ రోడ్డు కూడా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు, దివ్యాంగులు, వాహనదారులకు రోజూ ఎన్నో ఇబ్బందులు పడడంతో పాటు ప్రమాదాలకు సైతం గురవుతున్నారు. తవ్వకాలు చేసిన చోట్ల గోతులు, ఎత్తు తక్కువ ప్రాంతాలు ఏర్పడటంతో రహదారి ప్రమాదాల దారిగా మారింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ చిట్యాల మున్సిపల్ నాయకుడు బోల్లురి సైదులు స్పందించారు. "ప్రభుత్వ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను తవ్వి వదిలేసిన తీరు బాధాకరం.... పైప్‌లైన్ వేశాక రోడ్లను పునరుద్ధరించకపోవడం అధికారులు బాధ్యతారా హిత్యానికి నిదర్శనమన్నాడు. వార్డు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేయాలి," అని ఆయన డిమాండ్ చేశారు.

# గ్రామాలలో తాగునీటి వృధాను అరికట్టాలి





**ప్రయోగాత్మక పద్ధతి ద్వారా సక్రమ నీటి నిర్వహణకు ముందుకు వచ్చిన మద్రాస్ ఐఐటీ బృందానికి జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన సహాయ, సహకారాలు అందించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ జులై 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):** గ్రామాలలో తాగునీటి వృధాను అరికట్టి, ప్రయోగాత్మక పద్ధతి ద్వారా సక్రమ నీటి నిర్వహణకు ముందుకు వచ్చిన మద్రాస్ ఐఐటీ బృందానికి జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన సహాయ, సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గ్రామీణ తాగునీటి సరఫరా శాఖతో పాటు, పంచాయతీరాజ్, ఇతర సంబంధిత శాఖలు ఈ బృందానికి గ్రామాలలో సహాయం పోవడం, గేట్ వాల్వుల లీకేజీ, పైపుల లీకేజీ ,తదితర కారణాలవల్ల గ్రామాలలో తాగునీరు వృధా అవుతున్న విషయం మనం గమనిస్తూ ఉంటాం. అయితే ఇలాంటి నీటి వృధాను అరికట్టెందుకు గాను మద్రాస్ ఐ ఐ టి బృందం ముందుకు వచ్చింది. ఈ బృందం ముందుగా ప్రయోగాత్మక పద్ధతిలో ఎంపిక చేసిన గ్రామాలలో వాటర్ ట్యాంకు పై ఒక సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేసి దానికి అడాప్టర్ ను అనుసంధానిస్తుంది. నీటి నిర్వహణ కై ప్రత్యేకంగా రూపొందించిన " ఐ ట్యాంక్" యాప్ ద్వారా తాగు నీరు వృధా కాకుండా యాప్ ద్వారానే నిర్వహించుకునే విధంగా రూపొందించడం జరిగింది. దీనివల్ల వాటర్ ట్యాంకుల ద్వారా వృధా అయ్యే నీటిని, అలాగే అక్కడక్కడ గేట్ వాల్వుల లీకేజీలను, పైపులైన్ లీకేజీలను అరికట్టేందుకు అవకాశం ఉంటుంది. అంతేకాక గ్రామీణ స్థాయిలో తాగునీటి సరఫరా నిర్వహణకు మానవవనరులను తగ్గించుకునేందుకు ఉపయోగపడుతుంది. పైలెట్ పద్ధతిన అమలు చేయనున్న ఈ కార్యక్రమంలో భాగంగా మద్రాస్ ఐఐటి బృందం నల్గొండ జిల్లాలోని 11 మండలాల్లోని కొన్ని గ్రామపంచాయతీలను ఎంపిక చేసి "నీటి నిర్వహణ సిస్టాన్ని" అమలు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ విషయమై మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మద్రాస్ ఐఐటి బృందం, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, తదితర శాఖల అధికారులు సిబ్బందితో సమావేశమయ్యారు. ప్రస్తుత సమయంలో తాగునీటికి చాలా ప్రాముఖ్యత ఉందని, నీరు వృధా కాకుండా పైలట్ పద్ధతిన ముందుగా ఎంపిక చేసిన గ్రామాలలో నీటి వృధాను అరికట్టేందుకు మద్రాస్ ఐఐటీ బృందం చేస్తున్న కృషికి మద్దతుగా అన్ని శాఖలు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ ప్రయోగాత్మక కార్యక్రమం విజయవంతం అయితే అన్ని గ్రామాలలో ఇలాంటి పద్ధతిని అమలు చేసి తాగునీటి వృధాను అరికట్టవచ్చు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డిపిఓ వెంకయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. శాంతకుమారి, మద్రాస్ ఐఐటీ బృందం ప్రతినిధి సాయి, బృందం సభ్యులు, తదితరులు హాజరయ్యారు.

# జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా డాక్టర్ హఫీజ్ ఖాన్

**కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుంది**

**దర్గా ఘాట్ రోడ్డుపై రాజకీయాలు చేయవద్దు**

**ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్**

**నల్గొండ జులై 15(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలోని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..గత 25 సంవత్సరాలుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాడని అన్నారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని, ప్రజలు ఎవరు ఆ పార్టీని నమ్మడం లేదని ఎద్దేవ చేశారు. నల్లగొండ పట్టణంలోని దర్గా ఘాట్ రోడ్డుపై రాజకీయాలు చేయవద్దని సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ పట్టణాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయడం కోసం ఘాట్ రోడ్డుకు నిధులు మంజూరు చేయించాడని పేర్కొన్నారు.దీనిపై ఇతర పార్టీలు రాజకీయం చేయడం సరైన విధానం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేయడమే కాకుండా రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు.అందులో భాగంగానే సీనియర్ కాంగ్రెస్ నేత అయిన డాక్టర్ హఫీజ్ ఖాన్ కు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు టిపిసిసి మహమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమద్, ఇంతియాజ్ అలీ, ఆమేర్, ఇబ్రహీం, టీఎస్ మేసా అధ్యక్షులు డాక్టర్ ఏఏ ఖాన్, అజ్జు, మహమ్మద్ షరీఫ్, బురాన్ షరీఫ్, హైమద్, ఎంఎ ఖయ్యూం బాబా,తదితరులు పాల్గొన్నారు.




## వర్షాలు కురవాలని పూజలు

**పూర్వపు ఆచారాలతో ప్రత్యేక పూజలు**



**చింతలపాలెం, జూలై 15 (ప్రజాజ్యోతి):** తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వర్షాలు కురవాలని దొండపాడు గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్వకాలం నుంచి వస్తున్న ఆచార ప్రకారం, ఆంజనేయ స్వామి పాదాలపై పాయసం పోసే పద్ధతిని రామాలయం కమిటీ, భక్తబృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు రామనామ జపంతో ఊరంతా తిరిగి, అనంతరం ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, రైతుల కష్టాలు తీరాలని, పంటలు లాభప్రదంగా పండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల శాంతరెడ్డి, బరిగేల నరసింహారావు, నాగేశ్వరరావు, రామాలయ భజన బృందం, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలతో భూగర్భ జల సంరక్షణ

**: జెడ్పి సీఈవో**



**చౌటుప్పల్, జులై 15 ( ప్రజా జ్యోతి) ఇంకుడు గుంతల** నిర్మాణలు చేపట్టడం వల్ల భూగర్భ జలాలు సంరక్షించబడతాయని జెడ్పి సీఈవో శోభారాణి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం మొక్కలను నాటారు. గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భజలాలు పెరుగుతాయని, మురుగు నీరు నిల్వ ఉండకుండా, దోమల నుంచి సురక్షితంగా ఉండవచ్చని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సందీప్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుడు అత్తాపురం భూపాల్ రెడ్డి, ఐకెపి సభ్యులుపాల్గొన్నారు.

## 50 కేజీల బియ్యం అందజేత



**చిట్యాల జులై 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో 2 వ వార్డు కు చెందిన ఎస్. కే సలీమ్ ఇటువాలే అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి 50 కిలోల రైస్ బియ్యం ఇవ్వడం జరిగింది మాజీ కౌన్సిలర్ కోనేటి కృష్ణ, పిట్ల శ్రీకాంత్, ఎస్ కే ఇబ్రహీం, పరశురాం, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రజాస్వామ్య సెక్యులర్ పార్టీ

మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపీట

ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

గ్రంథాలయ సంస్థ చైర్మన్ హాఫీజ్ ఖాన్ కు ఘనంగా సన్మానం



**నల్గొండ జులై 15 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రజాస్వామ్య సెక్యులర్ పార్టీ అని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు. బిజెపి మతతత్వ పార్టీ అని మైనార్టీలపై దాడులు చేస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. మతాల పేరుతో కులాల పేరుతో రెచ్చగొడుతుందని ఆరోపించారు.గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని, ప్రజలు ఎవరు ఆ పార్టీని నమ్మడం లేదని ఎద్దేవ చేశారు. నల్లగొండ పట్టణంలోని దర్గా ఘాట్ రోడ్డుపై రాజకీయాలు చేయవద్దని సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ పట్టణాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయడం కోసం ఘాట్ రోడ్డుకు నిధులు మంజూరు చేయించాడని పేర్కొన్నారు.దీనిపై ఇతర పార్టీలు రాజకీయం చేయడం సరైన విధానం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేయడమే కాకుండా రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు.అందులో భాగంగానే సీనియర్ కాంగ్రెస్ నేత అయిన డాక్టర్ హాఫీజ్ ఖాన్ కు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాడని పేర్కొన్నారు. గతంలో హైదరాబాదులో మత కల్లోహాలు జరిగితే నల్గొండలో కూడా జరిగేవి అని అన్నారు. కోమటిరెడ్డి మంత్రిగా అయిన తర్వాత నల్లగొండలో ప్రశాంత వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.అన్ని వర్గాల ప్రజలు శాంతితంగా ఉంటున్నారని తెలిపారు.ఈమధ్య కొంతమంది మతం, కులం పేరుతో ప్రజల మధ్య గొడవలు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఏ సమస్య ఉన్న సామరస్యంగా పరిష్కరించుకొని ముందుకు పోవాలని అన్నారు. ఇప్పటికైనా ఘాట్ రోడ్డుపై అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ భావాలు కలిగిన పార్టీ అని, అందుకే ముస్లిం మైనార్టీలంతా మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటున్నారని తెలిపారు. విలేకరుల సమావేశం అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నూతనంగా నియమితులైన డాక్టర్ ఎంఏ హాఫీజ్ ఖాన్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు టిపిసిసి మహమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమద్, ఇంతియాజ్ అలీ, ఆమేర్, ఇబ్రహీం, టీఎస్ మేసా అధ్యక్షులు డాక్టర్ ఏఏ ఖాన్, అజ్జు, మహమ్మద్ షరీఫ్, బురాన్ షరీఫ్, హైమద్, ఎంఏ ఖయ్యూం బాబా, శ్రీనివాస్, బోగరి రామకృష్ణ ,భాస్కర్, కిన్నెర అంజి, పోలే జయకుమార్, గాలి నాగరాజు,గాలి రవి, పెరిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంగదేవమ్మ గుట్ట ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి




సబ్ కలెక్టర్ కు గ్రామస్తుల విన్నపం

మిర్యాలగూడ,జూలై15, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామ శివారులోని గంగమ్మ తల్లి గుట్టకు చెందిన భూమి సర్వే చేసిఆక్రమించేందుకు కొంత మంది వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి రాములు ఆధ్వర్యంలో గ్రామస్థులు మంగళవారం సాయంత్రం స్థానిక సబ్ కలెక్టర్,జిల్లా అదనపు కలెక్టర్,ఎం. నారాయణ్ అమిత్ కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో 130 యాదవ కుటుంబాలు వంద సంవత్సరాలుగా పూర్వీకులు గంగమ్మ తల్లినీ ప్రతిష్టించుకుని గుట్టకు గంగదేవమ్మ గుట్టగా నామకరణం చేసుకుని 2 సంవత్సరాల కు ఒక సారి గంగమ్మ జాతర చేసుకుంటారని తెలిపారు. కొందరు వ్యక్తులు గుట్ట భూమిని ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. విచారణ జరిపి కబ్జా దారుల పై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.రామకృష్ణ, బడుగుల లింగయ్య, ఎం.సైదులు, పీ.మల్లయ్య, సిహెచ్. శేఖర్, రవికాంత్, కేశయ్య, వెంకటయ్య,వీరయ్య,గంగయ్య,సైదమ్మ, రాజు, ప్రభాకర్, పగడాల రామలింగయ్య, ఎల్లమ్మ తదితరులున్నారు.

## ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్ యూనియన్ నూతన ఎన్నిక



**చిట్యాల జులై 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):** చిట్యాల పట్టణ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులుగా జిట్ట స్వామి, ఉపాధ్యక్షులు గా గంగారపు గణేష్ ఎన్నికైనారు.చిట్యాల లో మంగళవారం నాడు జరిగిన ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ సమావేశం జరిపి, నూతన కార్యవర్గంను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ సమస్యల పరిష్కారానికి శాయ శక్తులా కృషి చేస్తామని తెలిపారు. యూనియన్ మాజీ అధ్యక్షులు కుక్కల ముత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గండమల్ల శంకర్, మునుకుంట్ల శ్రీను, జిట్ట సైదులు, చింత సురేష్, మహేష్, బరాల వెంకన్న, ఆగు అశోక్, ఐతరాజు గోపాలు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు వికాస సమితి నల్గొండ పట్టణ ఉపాధ్యక్షులుగా కందిమల్ల గోపి



**నల్లగొండ జులై 15(ప్రజా జ్యోతి)** సమాచార హక్కు వికాస సమితి నల్గొండ పట్టణ ఉపాధ్యక్షులుగా నల్లగొండ పట్టణానికి చెందిన కందిమల్ల గోపి నియమితులయ్యారు. సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్ర మాద కృష్ణారెడ్డి నియామక పత్రంన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సమాచార వికాస సమితి నూతన పట్టణ ఉపాధ్యక్షులుగా నియమితులైనకందిమల్లగోపి మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టంలోని సెక్షన్లను అనుసరిస్తూ, నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణారెడ్డి, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవి ద్వారా ప్రజల యొక్క సమస్యల పరిష్కారానికి నిస్వార్థంగా కృషి చేస్తానని వెల్లడించారు. సమాచార వికాస సమితి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే విధంగా పని చేస్తానని అన్నారు.

## ఈనెల 27న మిర్యాలగూడలో కాళ్లు కోల్పోయిన వారికి ఉచితంగా కృత్రిమ పాదముల ఎంపిక శిబిరం



**మిర్యాలగూడ,జులై15, (ప్రజాజ్యోతి):** ఈ కామ్ యూఎస్ఏ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ మిర్యాలగూడ,రోటరీ క్లబ్ ఖమ్మం వారి నేతృత్వంలో మిర్యాలగూడపట్టణంలోని రైస్ మిల్లర్స్అసోసియేషన్ భవనంలో ఈనెల 27 (ఆదివారం)ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రమాదవశాత్తు కాళ్ళు కోల్పోయిన వారికి ఉచితంగా కృత్రిమ పాదములు ఇచ్చేందుకు ఎంపిక శిబిరం నిర్వహి స్తున్నట్లు రోటరీ క్లబ్ మిర్యాలగూడ ప్రెసిడెంట్ రాయపూడి భవాని, రంగా హరినాథ్, గౌరు దయాకర్ లు తెలిపారు. రిజిస్ట్రేషన్ వివరాల కొరకు రంగా హరినాథ్ గౌరు దయాకర్ భవాని రాయపూడి లను కృత్రిమ పాదములు కావలసిన వారు తమ పేర్లను రిజిస్ట్రేషన్ కోసం ఫోన్ చేసి నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ పరిసర ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# మంత్రి పదవి రాకపోవడంతో కాంగ్రెస్ అధిష్టానం పై అలిగిన రాజగోపాల్ రెడ్డి

**ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సహా సీఎం రేవంత్ సభలకు రాజగోపాల్ రెడ్డి డుమ్మా..!**

**ఇంచార్జ్ మంత్రి ఆడ్లూరు లక్ష్మణ్ నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశానికి గైర్హాజరు**



సంస్థాన్ నారాయణపురం,

**జూలై 15, (ప్రజాజ్యోతి) :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానం పై అలిగినట్లుగా నియోజకవర్గం లో ప్రచారం జరుగుతున్నది. మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన ఏఐసీసీ అగ్రనేతలు సహా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ నేతల బహిరంగ సభలకు, సమావేశాలకు రాజగోపాల్ రెడ్డి గైర్హాజర్ అవుతున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇటీవల ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ కు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కమిటీల నాయకులతో, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలతో సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మల్లికార్జున ఖర్గే నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అదే సమయంలో మంత్రి పదవి ఆశిస్తున్న పలువురు నాయకులతోనూ ఖర్గే మాట్లాడారు. ఆ సమయంలోను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మల్లికార్జున ఖర్గే సమావేశానికి వెళ్లలేదనే ప్రచారం జరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలేరు, హుజూర్నగర్ నియోజకవర్గాలలో జరిగిన సభలకు, సోమవారం తుంగతుర్తి నియోజకవర్గం లో జరిగిన బహిరంగ సభలకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరు కాలేదు. రాష్ట్రంలో ముగ్గురు మంత్రులను నియమించి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించారు. ఇన్చార్జి మంత్రి హెూదాలో ఇటీవల ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశం జరిగింది. ఆ సమావేశానికి కూడా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దూరంగా ఉన్నారు. దీనితో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడం వల్లనే కాంగ్రెస్ అగ్ర నేతలపై అలిగి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే మీటింగ్ కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలకు రాజగోపాల్ రెడ్డి హాజరు కావడం లేదని కాంగ్రెస్ పార్టీలో ప్రజలలో విస్తృత ప్రచారం జరుగుతుంది. ఇతర నియోజకవర్గాలలో జరుగుతున్నట్లుగా మునుగోడు నియోజకవర్గం లో అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి, మంత్రులు ,ఎంపీలు ఇతరుల పర్యటనలు సభలు జరగడం లేదనే ప్రచారము జరుగుతున్నది. అధికారులతో వరుస సమీక్షలు - పర్యటనలు మునుగోడు ఎమ్మెల్యే గా గెలుపొందిన నాటి నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై, విద్య, విద్యుత్తు, రోడ్లు ఇతర సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. మునుగోడు నియోజకవర్గం లోని సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారు. నూతనంగా రోడ్ల కోసం 153 కోట్ల రూపాయలను మంజూరు చేయించారు. సంస్థాన్ నారాయణపూర్ , చౌటుప్పల్ మండలాలకు కృష్ణా జలాలను సాగునీరుగా తేవడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అలాగే ఇటీవల నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో వరుస పర్యటనలు నిర్వహిస్తున్నారు. ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్నారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా కంటి ఆపరేషన్లు చేయిస్తున్నారు. కొన్ని ఇతర సమస్యలను పరిష్కరిస్తున్నారు. దీనితో నిత్యం పర్యటనలు సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలలో తిరుగుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రాకపోవడం వల్లనే కాంగ్రెస్ అధిష్టానం పై అలిగి సభలకు, సమావేశాలకు హాజరు కావడం లేదనే ప్రచారం జరుగుతుంది.

# క్రీడాకారులు వదంతులను నమ్మవద్దు

**కోదాడ టౌన్, జూలై 15 (ప్రజాజ్యోతి):**సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కు నూతనంగా కమిటీని ఎన్నుకున్నట్లు వస్తున్న వదంతులను క్రీడాకారులు నమ్మవద్దని రాష్ట్ర కబడ్డీ క్రీడాకారుడు షేక్ బాగ్దాద్ తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సూర్యపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కు అధ్యక్ష కార్యదర్శి నియామకాల కు సంబంధించి రాష్ట్ర అసోసియేషన్ నుంచి ఎటువంటి అధికారిక నియామక ఉత్తర్వులు రాకుండానే జిల్లాకు చెందిన పలువురు నియామకం అయినట్లు ప్రసారమాధ్యమాల ద్వారా ప్రచారం చేసుకోవడంతో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేరు కూడా వారి యొక్క తప్పుడు ప్రచారాలకు వాడుకుంటున్నారు. జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులు అయోమయానికి గురవుతున్నారని ఇటీవల తాము రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నాయకులని జాతీయ కబడ్డీ క్రీడాకారులు కలవగా వారు మాట్లాడుతూ తాము సూర్యాపేట జిల్లాకు సంబంధించి ఎటువంటి అధ్యక్ష, కార్యదర్శులు నియామకలకు అధికారిక నియామక ఉత్తర్వులు ఎవరికి జారీ చేయలేదని ఎవరైతే అధ్యక్ష కార్యదర్శులుగా చెప్పుకుంటూ ప్రచారం చేసుకుంటున్నారో వారి నియామకాలు చెల్లవని క్రీడాకారులు ఎటువంటి అయోమయానికి, అపోహలకు



గురిగావద్దని తెలియజేశారు. ఈ నియామకాల గురించి ఆరా తీసిన క్రీడాకారులను కొంతమంది వ్యక్తులు ఫోన్ కాల్స్ ద్వారా బెదిరింపులకు గురి చేస్తున్నారని క్రీడాకారులు తెలిపారు.

## వైశ్య రాజకీయ రణభేరిని సభను విజయవంతం చేయాలి


**జిల్లా కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ**



**నల్లగొండ జులై 15 (ప్రజా జ్యోతి)**ఆగస్టు మూడో తేదీన హైదరాబాద్లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించే వైశ్య రాజకీయ రణ బేరిసభను విజయవంతం చేయాలని వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ కోరారు .మంగళవారం జిల్లా ఆర్యవైశ్య సంఘం భవనంలో రణభేరి కి సంబంధించిన పోస్టర్ను ఆయన ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కాచం సత్యనారాయణ మాట్లాడుతూ వైశ్య రాజకీయాలను బేరి సభ వైశ్యుల ఆత్మగౌరవం కోసం వారి హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 3న తెలంగాణ జిల్లాలోని అన్ని మండలాల నుంచి వేలాదిగా ఆర్యవైశ్యులు తరలివచ్చి సభను విజయవంతం చేసి తమ సత్తా ఏంటో చూపించాలని కోరారు. ఒకప్పుడు వైశ్యుడు అని గర్వంగా చెప్పుకునే వారమని ఇప్పుడు వైశ్యుడు అంటేనే చిన్న చూపు చూస్తున్నారని తమ ఆత్మగౌరవం కాపాడుకోవడం కోసం వైశ్యులు ముందుకు రావాలన్నారు .వైశు ్యల జనాభా ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల డబ్ల్యూ ఎస్ వర్గీకరణ చేయాలని ,వైశ్య కమిషన్ స్థాపించాలని, కులగనన నివేదికలోని అగ్రవర్ణాల వివరాలు కులాల వారిగా ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పదవులు వైశ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు, వైశ్యులకు ఇరవై ఐదు శాతం సీట్లు కేటాయించాలని విదేశీ విద్యా సహాయ నిధి ఏర్పాటు చేసి వైశ్య విద్యార్థులకు తోడ్పాటు అందించాలని వైశ్య బందును ప్రారంభించాలని డిమాండ్ చేశారు, వైశ్యరాజకీయ రణభేరి సభలో పాల్గొని తమ సంఘం ప్రధాన కార్యధర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్ అద్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అథిదిగా వైశ్యవికాస వేదిక చైర్మెన్ డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్తా, గౌరవ సలహదారులు కోటగిరి దైవాధీనం, బుక్కా ఈశ్వరయ్య,జిల్లా మహిళ అద్యక్షురాలు నాంపల్లి భాగ్యలక్ష్మి, అదనపు ప్రధాన కార్యధర్శి నాళ్ళ వెంకటేశ్వర్లు, యామమురళి పట్టణ అధ్యక్షులు రేపాల బద్రాద్రిరాములు, ఓరుగంటిపరమేశ, నల్లగొండ శ్రీనివాస్, వీరెల్లి సతీష్,గుర్రం పూడ్ మండల అద్యక్షులు చాణిక్య,కనగల్ మండల అద్యక్షులు కొత్తమాసు ప్రభాకర్, ఉప్పల కోటయ్య.బికుమల్ల రవిందర్, జానయ్య, కాసంశేకర్, సోమ చంద్రశేఖర్ కాసంశోభారాణి, తల్లం గిరి తదితరులు పాల్గొన్నారు.

## పాత కంప్యూటర్లు,ఫర్నిచర్ వేలం

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ జులై 15(ప్రజా జ్యోతి)** నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలోని గడువు తీరిన వివిధ రకాల పాత టెంట్లు,ఐటీ విభాగానికి చెందిన కంప్యూటర్లు, పర్నిచర్ వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం తేది 19-07-2025 శనివారం రోజున ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ వేలంలో వివిధ రకాల పాత టెంట్లు,ఐరన్ లీడింగ్ చైన్లు, కార్పెట్లు,హెల్మెట్లు,ఐటీ విభాగానికి చెందిన పర్నిచర్, కంప్యూటర్లు, ప్రింటర్లు,తదితర విడి విభాగాలు వేలం వేయనున్నారని అన్నారు. వేలంలో పాల్గొనేవారు శనివారం రోజున ఉదయం 10 గంటలకు జిల్లా కార్యాలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనగలరని తెలిపారు.పూర్తి వివరాల కొరకు వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ ని సంప్రదించవలసిన ఫోన్ నంబర్

# రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు తగవు





**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే.."**

**సంక్షేమ పథకాలు అందాల్సింది పేదలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాదు...**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు**

**కోదాడ టౌన్,జూలై 15( ప్రజా జ్యోతి):** రాజకీయాల్లో విధాన పరమైన దూషణలు ఉండాలి తప్పా.. వ్యక్తిగత దూషణలు ఉండరాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో బీజేపీ జిల్లా నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. సామాజిక మాధ్యమాలు సమాజానికి పనికొచ్చేలా ఉపయోగించుకోవాలన్నారు. ఎన్నికల్లో డబ్బు ప్రభావాన్ని ఎప్పుడైతే తగ్గిస్తామో అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం వస్తుందన్నారు. భారతీయ యువత ప్రపంచాన్ని ఆదర్శంగా నిలవాలి. బూతులు మాతడితేనే రాజకీయ నాయకుడు అవుతాడనుకోవడం పొరపాటే అని వివరించారు. ప్రతి నాయకుడు సిద్ధాంతాలు పాటిస్తేనే మంచి నాయకుడు కాగలడని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెసు పార్టీ ఎన్నికలోఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంను విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో మతపరమైన రిజర్వేషన్లకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకమని తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో కల్పించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి జిల్లాల పర్యటనలో భాగంగా మొట్టమొదటి పర్యటన ఉమ్మడి నల్గొండ జిల్లా నుండే ప్రారంభించారు . గత ప్రభుత్వం రెండు దఫాలుగా అధికారంలో ఉండి ప్రజలను ఏ విధంగా అయితే మోసం చేసిందో ఈ ప్రభుత్వం కూడా అదే విధంగా మోసం చేస్తుంది అని ద్వజమెత్తారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ నుండి పోటీ చేసే అభ్యర్థుల గెలువు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు. అంతకు ముందు పట్టణంలోని శ్రీరంగాపురంలో అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయవాదులు, పార్టీ కార్యకర్తలు, శ్రేణులు రామచంద్రరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోసూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావు, కనగాల వెంకటరామయ్య, జాస్తి సుబ్బారావు, మల్లెబోయిన అంజి యాదవ్, నూనె సులోచన, జనార్ధన్ రావు, కనగాల నారాయణ, భారతీయ మద్దూర్ సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతుల సతీష్ గౌడ్, నీల సత్యనారాయణ,ఓరుగంటి కిట్టు, చింతకుంట్ల సతీష్, టౌన్ అధ్యక్షుడు లక్ష్మణ్ వర్మ, మండల అధ్యక్షుడు పుల్లారావు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, వసతి గృహాలు పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**




**నల్గొండ జులై 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, గుర్రంపోడు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదిని, డైనింగ్, పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను పరిశీలించారు. పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో గణితం పై ప్రశ్నలను అడిగి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు అందించే భోజనం పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఆదేశించారు. భోజనం, పారిశుధ్య లోపం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భోజనం,పారిశుధ్యం ఈ రెండు అంశాలపై పూర్తి శ్రద్ధ నిబద్ధతతో పనిచేయాలని, వంట గదులు, డైనింగ్ తో పాటు, పాఠశాల ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాన్ని సందర్శించి ఇటీవల ప్రభుత్వం భవిత కేంద్రాలకు సరఫరా చేసిన ఆట వస్తువులు ,ఇతర సామాగ్రిని పరిశీలించి సంబంధిత స్టాక్ రిజిస్టర్ లో కేంద్రం ఇన్చార్జిగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుర్రంపోడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి పై వచ్చిన దరఖాస్తుల వివరాలను పరిశీలించారు.భూ భారతి దరఖాస్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని చెప్పారు. దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, గుర్రంపోడు మండల ప్రత్యేక అధికారి , జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి ,డీఈఓ బిక్షపతి, గుర్రంపోడు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ యాదగిరి, డి ఈ పరమేష్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ప్రత్యేక అధికారి విజయశ్రీ, ఇతర అధికారులు ఉన్నారు

## కస్తూరిబా పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య

చున్నితో ఆత్మహత్య చేసుకున్న పదవ తరగతి విద్యార్థిని..



**నడిగూడెం, జులై 15, ప్రజా జ్యోతి** ఊరి పెట్టుకొని విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తనుషా మాహాలక్ష్మి అను విద్యార్థినిచున్నీతో ఫ్యాన్ కు ఉరి పెట్టుకొని కొనీ ఆత్మహత్య చేసుకున్నది. సోమవారం అర్ధరాత్రి తనుషా మహాలక్ష్మి తన తోటి విద్యార్థిని చున్నీ కావాలని అడిగిందని తెలిపారు. ఇలా ఆత్మహత్య కోసం అడిగింది అని అనుకోలేదని విద్యార్థిని తెలిపారు. తన పక్కన పడుకున్న విద్యార్థిని తెల్లవారుజామున లేచి చూసేసరికి తనుషా మహాలక్ష్మి కనిపించకపోవడంతో క్లాస్ రూమ్ లో గాలించగా తన తరగతి గదిలో చున్నితో ఫ్యాన్ కురేసుకొని వేలాడుతూ కనిపించిందని వెంటనే నైట్ వాచ్మెన్ బుచ్చమ్మ కు తెలపడంతో వాచ్మెన్ నైట్ డ్యూటీ చేస్తున్న ఉపాధ్యాయురాలు సునీతకు తెలిపారు. జరిగిన విషయాన్ని ఉపాధ్యాయురాలు సునీత పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణకు, తెలియజేయడంతో వారు పై అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న డీఈవో అశోక్ హుటా హుటిన పాఠశాలకు చేరుకొని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, నడిగూడెం ఎస్సై జి అజయ్ కుమార్ తో కలసి ఆత్మహత్య గల కారణాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. మునగాల మండలం,కలకోవ గ్రామానికి చెందిన నిమ్మ వెంకటేశ్వర్లు వసుంధర దంపతుల కుమార్తె అయిన తనుషా మహాలక్ష్మి నడిగూడెం లోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఏడవ తరగతి చేరి ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్నది. చదువులో ముందుండే విద్యార్థిని ఆకస్మాత్తుగా ఎందుకు ఆత్మహత్య చేసుకున్నదోనని తెలియటం లేదని ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు తెలిపారు. విద్యార్థిని మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించి పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పాఠశాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## మెసెంజర్ పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

నాంపల్లి,జులై,15(ప్రజాజ్యోతి):మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో ఖాళీగా ఉన్న మెసెంజర్ పోస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి పోస్ట్ కోసం ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు మండల వనరుల కేంద్రం నాంపల్లిలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు.